కథ

# తృప్తి

## ఎస్.ఎస్. ప్రభ

డియర్ దీపా,

ఎట్లా వున్నావు? నీకు లెటరు వ్రాయాలి అనుకొని మూడునెలలు అయ్యింది. రాయడానికి తీరికలేదు అనడంకన్నా బద్ధకించి అనడం బాగుంటుందేమో! మీ లిటిల్ రాస్కెల్ ఎట్లా వున్నాడు? దారినపోయే వాళ్ళందరికీ ఫ్లయింగ్ కిస్‌లు ఇస్తున్నాడా వెధవ. నా మేరేజ్‌లో అందరికీ వాడితో మంచి కాలక్షేపం అయ్యింది. మా ఆడపడుచు సిరి తరచూ వాడిని, వాడి ఫ్లయింగ్ కిస్‌నూ తల్చుకుని నవ్వుతూ వుంటుంది. నీ ఆరోగ్యం ఎట్లావుంది? ఈమధ్య మన ఊరు వెళ్ళావా? ఏమన్నా లావయ్యావా?

ఇంకపోతే నా సంగతికి వద్దాం. మా అత్తగారింట్లో నాకన్నా రెండు సంవత్సరాలు ముందు వచ్చిన మా తోటికోడలు సుమ ఇంట్లో అన్నిపనులు చేస్తూ ఎప్పుడూ బిజీగా ఉంటుంది. ఇంక మా అత్తయ్యగారు వంటపని అంతా చూసుకొంటారు. మా ఆడపడుచు ఇంచుమించుగా మన ఏజ్ గ్రూప్ అవ్వడం వల్ల నాతో చాలా చనువుగా ఫ్రెండ్లీగా ఉండేది. మా ఆయన చాలా ఓర్పు, సహనం కలిగిన మనిషి. ప్రస్తుతం నా టైంపాస్ ఎప్పటిలానే నా పుస్తకాలు. చదువుతూ నా రూమ్‌లో ఉంటా. సుమ పిలిచినప్పుడు భోజనానికి వెళ్తుంటాను. నా సంగతి నీకు తెల్సుకదా! రిజర్వ్‌డ్ టైప్. దీపా, నీతో మనస్సు విప్పి మాట్లాడాలని వుంది. అంత దూరం రాలేను కనుక లెటరు వ్రాస్తున్నాను.

దీపా! ముందుగా ఒక ప్రశ్న. నన్ను ఎవరూ ఎందుకు ఇష్టపడరు? మా ఇంట్లోనూ అంతే. అందరికీ పద్మ, అన్నయ్య అంటే ఇష్టం. వాళ్ళతో అన్ని విషయాలూ చక్కగా చర్చిస్తారు. అమ్మ, నాన్నగారు కూడా నన్ను సరిగా పట్టించుకునేవారు కాదు. అమ్మ వాళ్ళింట్లో నేను ఈ విషయాల గురించి అంతగా పట్టించుకోలేదు. ఇక్కడ కూడా అందరూ అట్లాగే ఉంటుంటే నామీద నాకు అనుమానం వచ్చింది. మొదట్లో నాతో చాలా సరదాగా మాట్లాడే మా తోటికోడలు, ఆడపడుచూ కూడా ఇప్పుడు ముభావంగా మాట్లాడుతున్నారు. మావారు కూడా మొదట్లో ఉన్నంత ఉత్సాహంగా ఉండటం లేదు. కాపురానికి వచ్చిన రెండవ నెలలోనే ఈ తేడా కనిపించింది. నీకు ఒక విషయం చెబుతాను.



మా అత్తగారు ఉగాది ముందు నాకూ, సుమకు, సిరికి ఒకేలాంటి చీరలు తీసుకొచ్చారు. హాల్లోకి ముగ్గురినీ పిలిచి చీరలు ఇచ్చి ఉగాది రోజు కట్టుకోండి. ఈ లోపలే బ్లౌజ్, పాల్స్ కుట్టుకోండి అంటూ మా ముగ్గురికీ చెప్పారు. సుమ చీర అందుకొని ''చాలా బాగుంది అత్తయ్యగారూ'' అంటూ చీరను అటూ ఇటూ తిప్పి భుజం మీద వేసుకొని మళ్ళీ మళ్ళీ 'చాలా బాగుంది' అనే భజన చేసింది. చూడాలి మా అత్తగారి మొహం వెలిగిపోయింది. సిరి కూడా ''అమ్మ సెలక్షన్ సూపర్బ్'' అంటూ పొగిడి చీర అందుకుంది. నేను ఏమీ మాట్లాడకుండా చీర అందుకొని నా రూమ్‌లోకి వెళ్ళిపోయాను.

ఆ రాత్రి మావారు అడిగారు ''అమ్మ తెచ్చిన చీర నచ్చిందా?'' అని.

''ఆ..నచ్చింది'' నా ధోరణిలో నేను చెప్పాను.

''మరి, ఆ విషయం అమ్మతో చెప్పావా?''

''ఏముంది అందులో చెప్పడానికి, నాకు మా ఇంట్లో అట్లా చెప్పడం అలవాటు లేదు'' అన్నాను.

''తప్పు గీతా. అట్లా మాట్లాడకూడదు. మా ఇంట్లో అట్లాగే ఉండేది. నేను అట్లాగే ఉంటాను అనకూడదు. ఏ రెండు కుటుంబాల అలవాట్లు ఒక్కలా ఉండవు. నువ్వు పాతిక సంవత్సరాలు

పెరిగిన వాతావరణం, అలవాట్లు. నీక ఉండడం సహజమే. ఒక్కసారే అన్నీ మార్చుకో క్కరలేదు. మన అలవాట్లలో కూడా మంచి, చెడ ా అని రెండూ ఉంటాయి. తప్పులు చేసేవా ్ళ కూడా నేను అంతా మంచే చేస్తున్నాను అనుక వడం మానవ నైజం. కానీ గీతా.. పరిస్థితుల ుబట్టి అవ సరాలను, అభిప్రాయాలను మార్చుక వాలి. అట్లా మార్చుకొన్నవాళ్ళు సుఖపడ్తార . ఎదుటివా ళ్ళను సుఖపెడ్తారు'' అంటూ చిన్నగ క్లాసు తీశారు. ఇంకా ఏవో చెప్పబోతూంటే 'నాకు నిద్ర వస్తోంది'' అన్నాను. నీకు తెల్సు ా దీపా! నాకు వినడం అంటే చాలా చిరాకు అ ). నువ్వు కూడా చాలాసార్లు ఇట్లా చెప్పబోతూ నా చిరా కును చూసి ఆపేసేదానివి కదూ!

నాకున్న ఒకే ఒక ఆప్తమిత్రురాలి నువ్వు. అందరూ నన్ను దూరంగా ఉంచినా ువ్వు మాత్రం వదలలేదు. ఇప్పుడు అదే ఉ యోగప డింది. నేను తప్పు చేస్తున్నానేమోనన్న ఫీలింగ్ మొదలయ్యింది. నాకు పుస్తకాలే ప్రప ంచం అను కొని అమ్మ వాళ్ళింట్లో ఏమీ పట్టించుక నేదాన్ని కాదు. ఇప్పుడు ఏదో తెలియని వెల్తి, ంటరి తనం. నీ స్నేహపూరితమైన సలహా క ం ఎదురు చూస్తూ ఉంటాను.

నీ..

గీత

గీత లెటరు చదివిన నేను ఆలోచన ో పడ్డాను. పెళ్ళి తరువాత గీత మారుత ంది అను కొన్నాను. గీతను చూసినప్పుడల్లా అ ంచేది, భగవంతుడు గీతకు అందం మాత్రం ఇచ్చి బుర్ర ఇవ్వకుండా నిద్రపోయాడేమోనని! 'ఇంత అంద మైన అమ్మాయికి అంత రాయిలాంటి మనస్సే మిటి?' అని పదే పదే అనుకొనేదాన్ని. పోనీలే ఇప్పుడయినా తనంతట తానుగా మా ్పు కోరు కుంటోంది.

బాబును నిద్రపుచ్చి లెటరు మొద ుపెట్టాను.

డియర్ గీతా!

నీ లెటరు ఈరోజే అందింది. కవర్ పైన నీ ఫ్రమ్ అడ్రస్ చూసి ఎంత ఆనందపడ్డా ో తెల్సా! లోపల మేటర్ చదివి అంత బాధపడ్డా ుకో. కానీ ఒక్క విషయం మాత్రం నాకు చాలా సంతో షంగా ఉంది. నీ అంతట నీకుగా మారాలి అని ఉంది, సలహా ఇవ్వు అని రాశావు.

సలహా ఇంతకుముందు నేను ఇచ్చినా నీకు రుచించేది కాదు. చూశావా! అడిగితే ఇచ్చే సల హాకే విలువ ఉంటుంది. సరే విషయానికి వద్దాం గీతా. ఓర్పుగా చదువు. ఒకటికి పదిసార్లు చదివి అర్థం చేసుకోడానికి ప్రయత్నించు.

మన ఊళ్ళో ఉన్నప్పుడు నేను తరచూ మీ ఇంటికి వచ్చినప్పుడు గమనించేదాన్ని. మీ అమ్మ గారు నీకోసం ఏదో ఒకటి చేస్తే నీ నోటితో ఎప్పుడూ 'బాగుందమ్మా' అన్నమాట రాలేదు. నేను ఒకరోజు మీ అమ్మగారు పెట్టిన స్వీట్ తిని ''చాలా బాగుందాంటీ'' అంటే, నువ్వు అన్నావు ''నీకూ ఉందా ఈ భజన అలవాటు'' అని. గీతా.. అది భజన కాదు. మనకోసం శ్రమపడినవా ళ్ళకు మానసిక ఆనందాన్నిచ్చే చిన్నమాట. ఆ చిన్నమాటతో వాళ్ళు పడిన శ్రమంతా మర్చిపో తారు.

నీ బర్త్‌డేకి మీ అన్నయ్య హైదరాబాద్ నుండి సాఫ్ట్‌టాయ్ కొరియర్ చేస్తే కనీసం నువ్వు ఫోన్ చేసి గిఫ్ట్ అందింది అనికూడా చెప్పలేదు. తరు వాత మీ అన్నయ్య వచ్చినప్పుడు నేను అక్కడే ఉన్నాను గుర్తుందా! ''ఆ టాయ్ కొనడానికి ఒక పూట ఆఫీస్‌కు లీవ్‌పెట్టి కొని కొరియర్ చేసాను. బాగుందా?'' అని అతను అడిగితే మొక్కుబ డిగా ''ఆ.. బావుంది'' అన్నావు అంతే. అప్పుడు నేను అన్నాను. ''అదేమిటి గీతా, పాపం మీ అన్నయ్య ఆఫీసుకు లీవ్‌పెట్టి అంత కష్టపడి కొరి యర్ చేస్తే అయ్యో అన్నయ్యా అనవసరంగా లీవ్ పెట్టావా?'' అని చిన్నమాట కూడా అనలేదు అంటే, నువ్వు ''అదేమన్నా వడ్డాణమా! అరవం కీయా? చిన్న బొమ్మ పంపించి ఏదో కష్టపడిపో యానని అంటాడు'' అన్నావు.

తప్పు గీతా! గిఫ్ట్ అనేది విలువ కట్టలేనిది. అది బంగారమా! వెండా! అని చూడకూడదు. అది ఇచ్చేవాళ్ళ మనస్సునుబట్టి వుంటుంది. మొదటగా నీకు తృప్తి గురించి చెప్పాలి. తృప్తి ఉన్నవాళ్ళకే స్పందించే మనస్సు ఉంటుంది. నాకు నీగురించి బాగా అర్థమైన విషయం ఏమిటంటే నీకు అసం తృప్తి ఎక్కువ. నువ్వు రకరకాల పుస్తకాలు చదు వుతావు. లాభం ఏమిటి? మనిషిని మార్చగలిగేవి పుస్తకాలు, స్నేహితులు. మొదటిది ఉపయోగపడ లేదని అర్థం అవుతూనే ఉంది. రెండోదన్నా, అంటే నా స్నేహం అన్నా ఉపయోగపడ్తుందని ఆశ పడుతున్నాను. అందుకే నాకు తోచిన సలహా ఇస్తున్నాను.

మొదటగా నువ్వు అమ్మగారింట్లోలానే ఏమీ పట్టించుకోకుండా ఉండవద్దు. మీ తోటికోడలు వెనకాల తిరుగుతూ పనులు చెయ్యడం మొదలు పెట్టు. మీ అత్తయ్యగారి సలహాలతో వంట చేసి అందరికీ వడ్డించు. తరువాత తీరికగా ఉన్నప్పుడు ఇంట్లో అందరికీ చిన్న చిన్న గిఫ్ట్‌లు కొని తీసుకు వచ్చి ఇచ్చి, అప్పుడు వాళ్ళ కామెంట్స్, నీ ఫీలింగ్స్ వివరంగా వ్రాయి.

మనం ఉన్నది అడవిలో జంతువుల మధ్య కాదు. మనుష్యుల మధ్య అని గుర్తుంచుకో. ''నేను ఎవరినీ పట్టించుకోను. నన్ను ఎవరూ పట్టించుకోవద్దు'' అనే స్టుపిడ్ మాటలు తగ్గించు.

మనల్ని అందరూ ఇష్టపడి, ఒకళ్ళు మాత్రమే ద్వేషిస్తే అది మన తప్పు కాదు. కానీ రెండువై పులా అందరూ ద్వేషిస్తే అది ఖచ్చితంగా మన తప్పే. ఆ తప్పును సరిదిద్దుకోడానికి ప్రయ త్నించు. ''బాగుంది'' అని చెప్పడం నీ దృష్టిలో భజన కార్యక్రమం. నేను చెప్పినట్టు చేశాక నీకు ''బాగుంది'' అన్న మాటలో విలువ తెలుస్తుంది.

చివరగా ఒక్కమాట, నువ్వు అనుకొన్నట్టుగా నీది రిజర్వ్‌డ్‌నెస్ కాదు. అహంకారానికి నువ్వు పెట్టుకొన్న పేరు అది. అది వదిలేంతవరకూ పిల్లల్ని కనే ప్రయత్నం చెయ్యవద్దు. పిల్లల మీద కూడా ఆ ప్రభావం ఉంటుంది. సుధాకర్‌ని నొప్పించకుండా అవసరమైతే అతడి సలహాలతో నీ ప్రవర్తన మార్చుకో.

మా లిటిల్ రాస్కెల్ కదులుతున్నాడు. పది పదిహేను రోజుల్లో నా సలహాలు ఎట్లా పాటిం చావో వాటి ఫలితాలు రాస్తావని ఎదురుచూస్తాను.

నీ

దీప

★




